పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 ఆదివారం 11-10-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

# ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ ప్రణాళిక

- ఎల్‌నినో ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- రాబోయే 8 నెలలు కీలకం.. అధికారులకు సీఎం ఆదేశాలు
- తాగునీరు, సాగునీటి సమస్యలపై ముందస్తు చర్యలు
- విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కరువు పరిస్థితులపై వార్‌రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు - మిగతా 2 లో




ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభ పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని . రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి
- రూ.23.5 కోట్లతో అభివృద్ధి చేసిన రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ప్రారంభం
- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి విజయంపై ధీమా
- అశ్వారావుపేటలో రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలు ప్రారంభం
- తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దడమే లక్ష్యం



## తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం



- ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు ప్రత్యేక చర్యలు
- క్రీడలతోపాటు పర్యాటక రంగానికీ ప్రోత్సాహం
- ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క - మిగతా 2 లో

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు



- గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి
- ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి

తెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు - మిగతా 2 లో

# రేడియల్ రోడ్డు 2 టెండర్లు రద్దు చేయండి

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ
- ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగాయని, ప్రభుత్వానికి రూ. 600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆరోపణ
- తక్కువ కోట్ చేసిన వారిని తప్పించి, ఎక్కువ ధరకు పనులు అప్పగించారని విమర్శ
- టెండర్ల ప్రక్రియపై కాగ్ ఆడిట్, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్




రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు-2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, తమకు

## అరెస్టును ముందే ఊహించి వీడియో విడుదల చేసిన అభిజీత్ దీప్కే




- ఢిల్లీ విమానంలో కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజీత్ దీప్కే అరెస్ట్
- జంతర్ మంతర్ నిరసనకు ముందే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అరెస్టును ఊహించి ముందుగానే వీడియో రికార్డ్ చేసిన దీప్కే
- తన తర్వాత నిరసనకు ఎవరు నాయకత్వం వహిస్తారో ప్రకటించిన వైనం
- ఇది నియంతృత్వమంటూ పోలీసుల చర్యపై దీప్కే ఆగ్రహం

దేశ రాజధాని ఢిల్లీలో నేడు నాటకీయ పరిణామాలుచోటుచేసుకున్నాయి. - మిగతా 2 లో

## ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



- ఆదివారం ప్రత్యేకంగా సుప్రీంకోర్టు విచారణ
- మెట్రో మూసివేతపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్
- నిరసనకారుల నిర్బంధంపైనా మరో పిటిషన్
- ప్రజా రవాణా పూర్తిగా నిలిపివేయొద్దన్న కోర్టు - మిగతా 2 లో

## 'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి'

# ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

- ప్రధాని మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన రాహుల్ గాంధీ
- అరెస్టులకు, నిర్బంధాలకు భయపడబోమని స్పష్టీకరణ
- మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్‌ల లక్షణం పిరికితనం అని వ్యాఖ్య
- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల నిరసనల నేపథ్యంలో వ్యాఖ్యలు
- రాజ్యాంగాన్ని కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి - మిగతా 2 లో






ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గత దశాబ్ద కాలంగా తాను మోదీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతున్నానని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా,

## అఖిలేశ్ రెడీనా? అయోధ్య నుంచి పోటీకి యోగి బహిరంగ సవాల్!



- అయోధ్య నుంచి పోటీకి సిద్ధమన్న యోగి
- అఖిలేశ్‌తో నేరుగా పోటీకి సవాల్
- సమాజ్‌వాదీ పార్టీపై యోగి తీవ్ర విమర్శలు
- రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై అభ్యంతరం
- ఎన్డీయేకు 80 శాతం సీట్లు వస్తాయని ధీమా

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సవాల్‌ను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వీకరించారు. అయితే ఒక షరతు విధించారు. అఖిలేశ్ కూడా అయోధ్య నుంచి బరిలోకి దిగాలని ప్రతి సవాల్ విసిరారు. ఇద్దరి మధ్య నేరుగా పోటీ జరగాలని అన్నారు. శనివారం బలరాంపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. అఖిలేశ్ యాదవ్‌పై యోగి తీవ్ర విమర్శలు

## పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు

- పాకిస్థాన్‌లో మరో దారుణం.. క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన



పాకిస్థాన్‌లో మతపరమైన మైనారిటీలపై దాడులు కొనసాగుతున్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో దైవదూషణ ఆరోపణలతో ఓ క్రైస్తవుడి ఇల్లు, - మిగతా 2 లో

## సౌదీపై మరోసారి దాడి.. రియాద్ ఎయిర్‌పోర్ట్ మూసివేత

- సౌదీ రాజధాని రియాద్ ఎయిర్‌పోర్ట్‌పై మరోసారి దాడి
- విమానాశ్రయం ఖాళీ, నిలిచిపోయిన విమాన సర్వీసులు
- ఇటీవలి దాడుల్లో పైలట్‌తో సహా పలువురి మృతి
- హౌతీ తిరుగుబాటుదారుల పనేనని అనుమానాలు
- దాడులపై స్పందించిన ట్రంప్.. ఇది మంచిది కాదంటూ వ్యాఖ్య



సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడి జరిగింది. శనివారం జరిగిన - మిగతా 2 లో

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

మొదటిపేజీ తరువాయి - ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

## పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి - దుకాణానికి ముస్లిం మూక నిప్పుపెట్టింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయాయి. క్రిస్టియన్ డైలీ ఇంటర్నేషనల్-మార్నింగ్ స్టార్ న్యూస్ కథనం ప్రకారం పంజాబ్ ప్రావిన్స్‌లోని షేఖుపురా జిల్లా, ఘరియల్ కలాన్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్రామంలో ఫార్మసీ నడుపుతున్న కమ్రాన్ మసీహ్ (40) అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపుల్లో దైవదూషణకు సంబంధించిన వీడియోను షేర్ చేశాడని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఈ ఆరోపణలతో గురువారం రాత్రి పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే శుక్రవారం రోజున వందలాది మంది ముస్లింలు కమ్రాన్ దుకాణం, ఇంటి వద్ద గుమిగూడారు. కొద్దిసేపటికే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు వ్యక్తులు ఆ రెండు భవనాలకు నిప్పుపెట్టారు. కమ్రాన్ అరెస్టు, ఆస్తుల ధ్వంసం వార్త తెలియగానే, గ్రామంలోని ఇతర క్రైస్తవ కుటుంబాలు మూకదాడులు జరగవచ్చనే భయంతో ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కమ్రాన్‌పై దైవదూషణ చట్టంలోని ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారనే దానిపై స్పష్టత లేదని ఆయన బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్రైస్తవుల ఆస్తులు, నివాసాలకు రక్షణ కల్పించేందుకు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించినట్లు షేఖుపురా జిల్లా పోలీస్ కార్యాలయం తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉన్నందున, దర్యాప్తు వివరాలు వెల్లడించలేమని ఓ అధికారి తెలిపారు.

### దుర్వినియోగమవుతున్న దైవదూషణ చట్టాలు

పాకిస్థాన్‌లో దైవదూషణ చట్టాలు తరచూ దుర్వినియోగం అవుతున్నాయని, వ్యక్తిగత కక్షలు, తగాదాల కోసం వీటిని వాడుకుంటున్నారని మానవ హక్కుల సంఘాలు ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలే లక్ష్యంగా ఈ చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా నమోదైన 333 దైవదూషణ కేసుల్లో చాలా వరకు తప్పుడువని ఇటీవల ఓ పార్లమెంటరీ కమిటీకి అధికారులు నివేదించారు. అత్యధికంగా పంజాబ్ ప్రావిన్స్‌లోనే 116 కేసులు నమోదైనట్లు అధికారిక డేటా వెల్లడించింది. చాలా కేసుల్లో ఆరోపణలకు సరైన ఆధారాలు లేకపోవడంతో కొట్టివేసినట్లు అధికారులు కమిటీకి తెలిపారు. దైవదూషణ చట్టాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో, మైనారిటీలను రక్షించడంలో పాక్ ప్రభుత్వం విఫలమవుతోందని 'వాయిస్ ఆఫ్ పాకిస్థాన్ మైనారిటీ' వంటి సంస్థలు ఆరోపిస్తున్నాయి.

## ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి - ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ. జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది.

### నిరసనకారుల నిర్బంధంపైనా విచారణ

ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు.

### ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలు కోరుతూ పిటిషన్

కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ఛైర్‌పర్సన్ డి.థారాపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని త్రిపాఠి కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదని ఆరోపించారు. మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కోర్టు ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు.

### అక్టోబర్ 9న సుప్రీంకోర్టు ఏమంది?

ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్న నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఢిల్లీ పోలీసులు సూచించారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లపైనా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత డీఎంఆర్సీ మూసివేతల సంఖ్యను 45కి తగ్గించింది. ఈ ఆంక్షలపై విచారణ సందర్భంగా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలను నియంత్రించవచ్చని, కానీ పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ట్రాఫిక్ సూచనలు ఇవ్వాలని, శాంతియుత నిరసనలకు తగిన సౌకర్యాలున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలయ్యాయా లేదా అన్నది ఆదివారం విచారణలో కీలకంగా మారనుంది.

## అఖిలేశ్ రెడీనా? అయోధ్య నుంచి పోటీకి యోగి బహిరంగ సవాల్!

మొదటిపేజీ తరువాయి - చేశారు. సమాజ్‌వాదీ పార్టీకి కుటుంబం గురించి తప్ప మరో ఆలోచన లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఇద్దరు అభ్యర్థులను బరిలోకి దింపిందని చెప్పారు. వారిలో అఖిలేశ్ బాబాయి రామ్ గోపాల్ యాదవ్ ఒకరని, మరో సీటును పారిశ్రామికవేత్త ధన్‌రాజ్ పరిమల్ నత్వానీకి కేటాయించారని విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, బ్రాహ్మణులు సహా ఇతర వర్గాలకు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ చెప్పే 'పీడీఏ'కు కుటుంబ అభివృద్ధి సంస్థ, రాష్ట్రాన్ని ముంచే కూటమి అని కొత్త అర్థాలు చెబుతూ యోగి విమర్శలు గుప్పించారు. గతంలో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో యువతకు ఉద్యోగాలు రాలేదని, రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. అయోధ్యలో గతంలో రోజుకు మూడు, నాలుగు గంటలే విద్యుత్ సరఫరా ఉండేదని, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉండేవని యోగి అన్నారు. ఇప్పుడు ఆ నగరం రామరాజ్యానికి ఉదాహరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం సీట్లు ఎన్డీయే గెలుస్తుందని యోగి ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లు ఇతర పార్టీలకు వెళ్లినా బలరాంపూర్ అభివృద్ధి ఆగదని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై జరుగుతున్న నిరసనలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు హద్దులు దాటి వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

### 'ఎంత మంది పోలీసులనైనా మోహరించుకోండి' ప్రధాని మోదీకి రాహుల్ సవాల్!

మొదటిపేజీ తరువాయి - ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సహా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ.. వారి ప్రధాన లక్షణం పిరికితనమని ఆరోపించారు. వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అందుకే వారు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. "మోదీ గారూ.. మీకు నచ్చింది చేసుకోండి. 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులను పిలవండి. మా నేతలందరినీ, యువతను, మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని రాహుల్ గాంధీ తన వీడియోలో ఘాటుగా హెచ్చరించారు. తమ వద్ద అవసరమైన సమాచారం ఉందని, రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గడిచిన 10-15 ఏళ్లలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. దేశ యువత ధైర్యాన్ని చూసి గర్వపడుతున్నానని, నిరసనలు కొనసాగించాలని వారికి పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని.

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు





మొదటిపేజీ తరువాయి - తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన ప్రకృతి పూల పండుగ బతుకమ్మ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఆ దుర్గామాత ఆశీస్సులతో బతుకమ్మకు చేసే పూజలు ఫలించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో పలు అభివృద్ధి మరియు పార్టీ కార్యక్రమాలతో పాటు అశ్వారావుపేటలో రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా తొలుత ఖమ్మం రూరల్ పోలేపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశాను.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయం నల్లేరుపై నడకే



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్ , కోరం కనకయ్య , జిల్లా పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నాను. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం పొందడం నల్లేరుపై నడకే. అదే విధంగా మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని నవంబర్ 6 లోగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశాను. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారితో కలిసి రూ.23.5 కోట్లతో నూతనంగా విస్తరించిన రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అశ్వారావుపేట మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 33 జిల్లాల జూనియర్ అండర్ 20 బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఇంతటి మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేటలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం గొప్ప విషయం. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యేకి అభినందనలు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం చదువుతో పాటు క్రీడారంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. క్రీడలకు పెద్దపీట వేస్తూ తెలంగాణను దేశానికే ఒక రోల్ మోడల్ తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రపంచ దేశాలతో తెలంగాణ క్రీడాకారులు పోటీపడేలా ప్రోత్సాహకాలను అందిస్తూ ఒక గొప్ప సంకల్పంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తుంది.

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి



మొదటిపేజీ తరువాయి - అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని కేటీఆర్ తన లేఖలో ఆరోపించారు. తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసిన వారిని అనర్హులుగా ప్రకటించి, అంచనా వ్యయం కంటే ఎక్కువ ధరకు పనులు కేటాయించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, కేవలం ఐదు పని దినాల్లోనే అంటే అక్టోబర్ 8 నాటికి టెక్నికల్ ఎవాల్యుయేషన్, అర్హతల పరిశీలన, ఫైనాన్షియల్ బిడ్ల ప్రారంభం, పనుల కేటాయింపు పూర్తి చేయడంపై కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత భారీ ప్రాజెక్టుకు సంబంధించిన 13 బిడ్లను ఇంత తక్కువ సమయంలో ఎలా ప్రాసెస్ చేశారని ప్రశ్నించారు. ప్యాకేజీ-× పనులను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికంగా రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ప్యాకేజీ-×× బీవీఎస్ఆర్‌కు, ప్యాకేజీ-××× జీకేసీకి అప్పగించారని తన లేఖలో పేర్కొన్నారు. అంచనా వ్యయాలు, కోట్ చేసిన ధరలు, బిడ్డర్ల అనర్హతకు గల నిర్దిష్ట కారణాలు, తుది కాంట్రాక్ట్ విలువలు, టెక్నికల్ ఎవాల్యుయేషన్ నివేదికలతో సహా అన్ని రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లలో హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ కేటాయించిన రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ప్రత్యేక ఆడిట్ జరిపించాలని, టెండర్ల ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కేటీఆర్ కోరారు. కేటీఆర్ రాసిన ఈ లేఖతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కాంట్రాక్టులలో పారదర్శకతపై రాజకీయ చర్చ మరింత తీవ్రమైంది.

## ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ ప్రణాళిక



మొదటిపేజీ తరువాయి - ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉండటంతో చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రాబోయే 8 నెలలు ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో కీలకమని ముఖ్యమంత్రి గారు అభిప్రాయపడ్డారు. ఈ 8 నెలల పాటు ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని, అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదని తెలిపారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత మేరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌నినో ప్రభావంపై గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సినిమా, మీడియా, కళాజాతాలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు వేసిన పంటల పరిస్థితులను అంచనా వేసి, పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు ముఖ్యమంత్రి గారు తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని, రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరిందని గుర్తుచేశారు. **VB-G RAM G** పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సూచించారు. అదనపు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసే అంశాన్ని మంత్రుల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దసరా తర్వాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించేందుకు వార్‌రూమ్‌ను ఏర్పాటు చేయాలని, టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాను సీఎంఓ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, డీజీపీ సీవీ ఆనంద్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం



మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం గోల్కొండ కోట సమీపంలోని హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌లో హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఎన్‌డీటీవీ, ఏఎం గ్రీన్, ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (ఐజీపీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రపంచస్థాయి క్రీడా వేదికలు, అత్యాధునిక శిక్షణ సదుపాయాలు, అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియం

ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీని తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మెస్సీ ఫుట్‌బాల్ ఆడటంతోపాటు హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రకటన కూడా వెలువడిందని పేర్కొన్నారు. క్రీడా రంగంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు.

### దక్షిణ కొరియా తరహాలో క్రీడా శిక్షణ

ఇటీవల ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దక్షిణ కొరియా వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాలు వందలాది పతకాలు సాధిస్తున్న తీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారని చెప్పారు. ఒకే విశ్వవిద్యాలయం వంద పతకాలు సాధించడం వెనుక ఉన్న శిక్షణా విధానాలు, క్రీడాకారులకు అందిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్వయంగా దక్షిణ కొరియాలోని సంబంధిత విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వైస్ ఛాన్సలర్‌తోపాటు క్రీడా అధికారులతో చర్చలు జరిపారని వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా శిక్షణ అందించేందుకు ఆ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకునే దిశగా చొరవ చూపారని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన క్రీడా శిక్షణా విధానాలను తెలంగాణలో అమలు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

### క్రీడలతోపాటు పర్యాటక రంగానికి ప్రోత్సాహం

ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడకు ఆదరణ పెరుగుతోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. చారిత్రక గోల్కొండ కోట సమీపంలో ఉన్న హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ఇలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ టోర్నమెంట్ల నిర్వహణ ద్వారా హైదరాబాద్‌కు ప్రపంచస్థాయిలో మరింత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కొనసాగుతున్న హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్ క్రీడా రంగంతోపాటు పర్యాటక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర క్రీడా వేదికల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తుందని భరోసా ఇచ్చారు.

### విజేతలకు అభినందనలు

ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, తమ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్‌డీటీవీ ప్రతినిధులతోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫహీమ్ ఖురేషి, భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారని తెలిపారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు రావడానికి ఐదు నుంచి ఐదున్నర గంటల సమయం పడుతుందని, అయినప్పటికీ ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని హాజరైనట్లు పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఇలాంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్లు రాష్ట్రంలో మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. అనంతరం టోర్నమెంట్ విజేతలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ట్రోఫీలను అందజేశారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సూదిరెడ్డి గోపిరెడ్డి

ఆసుపత్రికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి) :** అశ్వాపురం మండలం అంతపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పినపాక మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేగా కాంతారావుఆసుపత్రికి వెళ్లి గోపిరెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోపిరెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని రేగా కాంతారావు ఆకాంక్షించారు.

## మహేశ్వరం పట్టణ ముస్లిం సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ అలీ ఏకగ్రీవ ఎన్నిక



**మహేశ్వరం, అక్టోబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం పట్టణ ముస్లిం సొసైటీ అధ్యక్షుడుగా మహేశ్వరం మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఆదిల్ అలీ, ఉపాధ్యక్షుడిగా అస్లాం బావజీర్, ఎంఎ జావిద్ ప్రధాన కార్యదర్శిగా ఎంఎ సత్తార్, కార్యదర్శి ఆస్గార్ పాష ఎంఎ ఖలీక్ ఉప కార్యదర్శిగా మోయిన్ ఖాన్, ఎస్. కే అహ్మద్, ఎండి హనీఫ్, ఎండి ఇర్షాద్, కోశాధికారిగా ఎండి హాజీ, సల్మాన్ ఖాన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మాజీ వక్ఫ్బోర్డ్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు హాజీ బాబా నాయకులు ఎస్.కే ఆజాం, అబ్దుల్ జావిద్, అబ్దుల్ కలేక్ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## టేకుమట్ల లో ఉపాధి హామీ పని వద్ద బతుకమ్మ వేడుకలు



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 10 :** జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో విబ్జి రాంజీ పనులలో భాగంగా ఫామ్ ఫండ్ పనులు చేస్తున్న రైతు క్షేత్రంలో పనిచేస్తున్న మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల బతుకమ్మ సంబరాలను ఇలా ప్రకృతిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, విబ్జి రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మీనాక్షి హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మీనాక్షి హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, పండ్ల రాజు, అశోక్ రెడ్డి, చాట్ల రాజేశ్వర్, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు లడ్డు, సత్యం, సిద్దిక్, అంజాద్, చిట్టిబాబు, గంగాధర్, ముబషీర్, గౌనె శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, రాజగౌడ్, మోహన్ రెడ్డి, ఏస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, నౌసిలాల్, గణేష్ నాయక్, రాము కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## మద్దికల్ లో వీధి దీపాలు ఏర్పాటు





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 10 :** భీమారం మండలం, మద్దికల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పోతేం సమ్మయ్య ఆధ్వర్యంలో వీధి దీపాలను అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా బతుకమ్మ సందర్భంగా గ్రామంలో వీధి దీపాలను అమరుస్తున్నామని తెలిపాడు. అలాగే దుర్గాదేవి మండపాల వద్ద లైటింగ్ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ చందు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే అంగన్‌వాడీలకు దసరా సెలవులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఏం. సాయిశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలు

కోరుట్ల




**పోరు తెలంగాణ ప్రతినీది // మెట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు దసరా సెలవులు మంజూరు చేస్తూ రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏఐటీయూసీఅనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. సాయి ఈశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు దసరా సెలవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ యూనియన్ నిరంతరం చేసిన పోరాటాలు, విజ్ఞప్తులు, ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఎం. సాయి ఈశ్వరి పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ, వారి హక్కుల సాధనకు కృషి చేస్తోందని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2026 అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 21 వరకు మొత్తం 12 రోజుల పాటు దసరా సెలవులు మంజూరు చేశారని, ఈ కాలంలో లబ్ధిదారులకు వేడి వంట భోజనానికి బదులుగా టేక్ హోమ్ రేషన్ (౧౧=) అందించాలని ఆదేశించినట్లు వివరించారు. అక్టోబర్ 22 నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయనున్నాయని తెలిపారు.అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్వాగతించదగినదని, అయితే ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని ఆమె కోరారుజె కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఎం. సాయి ఈశ్వరి
రాష్ట్ర అధ్యక్షురాలు
ఏఐటీయూసీ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

## ఘనంగా ఫ్రెషర్స్ డే బతుకమ్మ సంబరాలు






**మహేశ్వరం, అక్టోబర్ 10, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో ఫ్రెషర్స్ డే, బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఫ్రెషర్స్ డే, బతుకమ్మ ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన విద్యార్థిని విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలకడం అనేది ప్రతి కళాశాలలో కొనసాగుతున్న ఒక సంప్రదాయమని దాని ద్వారా నూతన విద్యార్థులకు ఆహ్వానంగా ఈ కార్యక్రమం కొనసాగి అందరూ కలిసిమెలిసి కళాశాల విద్యా సముదాయాన్ని పటిష్టంగా నిర్మిస్తారని అలాగే తమ సీనియర్స్ యొక్క అనుభవాలను అధ్యాపక బృందం గురించిన విషయాలను తెలుసుకుని చదువులో వాటిని విశేషంగా ఉపయోగించుకుంటారని పేర్కొన్నారు. అనంతరం జరిగిన బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపల్ పాల్గొని అధ్యాపక బృందం తో పాటు విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటకు లయబద్ధంగా నృత్యం చేసి బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ బతుకమ్మ అనేది ప్రపంచంలోనే అరుదైనదని తెలంగాణకు ప్రత్యేక పూల పండగని స్త్రీలు పూలతో అందంగా అమర్చిన బతుకమ్మలను గౌరమ్మ రూపంగా పూజించి జరుపుకుంటారని తెలిపారు.ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రకృతిని భూమిని స్త్రీతత్వాన్ని ఆరాధిస్తూ తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పూటలను నిర్వహించి అత్యంత అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు మొదటి రెండవ మూడవ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖ్, ఠ డాక్టర్ శ్రీహరి రెడ్డి, శ్రీదేవి, చిన్నోజి,డాక్టర్ జహీదాబేగం, నరేందర్ రెడ్డి, డాక్టర్ గోపాల్, కుమార్, శిరీష, సునీత, ప్రవళిక, స్నేహ,రమేష్, సుమతి, సన్నీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కలవలనాగారంలో 800 లీటర్ల పులియపెట్టిన బెల్లం పానకం ధ్వంసం



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) కరకగూడెం సెప్టెంబర్ 10:-** కరకగూడెం మండలం: కలవలనాగారం గ్రామంలో మణుగూరు ఎక్సైజ్ స్టేషన్, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు కొత్తగూడెం డీటీఎఫ్ బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయని మణుగూరు ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు గారు తెలిపారు ఈ సందర్భంగా అక్రమంగా పులియపెట్టిన 800 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమంగా పులియపెట్టిన బెల్లం పానకాన్ని తయారు చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో మణుగూరు ఎస్సై విజయభాస్కర్ ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై శ్రీవారి రావు మరియు కొత్తగూడెం డీటీఎఫ్ ఎస్సై సమీవుల్లా ఖాన్,సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్, వీరబాబు,నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

**నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు:లి ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు**

నాటుసారాయి తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని మరియు నాటుసారా తయారీ కి అవసరమయ్యే ముడి సరకలు అమ్మేవారిపైనా ఉక్కపాదం మోపుతామని హెచ్చరించారు.

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్
మణుగూరు స్టేషన్

## జర్నలిస్టులపై అక్రమ కేసులు సరికాదు

నిజ నిర్ధారణ లేకుండా కేసులు ఎలా..?

జర్నలిస్టులపై అక్రమ కేసులను ప్రతిఘటిస్తాం.

టిడబ్ల్యూజెఎఫ్,టియుడబ్ల్యూజె నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గం ప్రతినిధి)అశ్వాపురం, అక్టోబర్ 10 :** అశ్వాపురం మండలంలో జర్నలిస్టులపై వరుసగా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో,పోలీసుల తీరుపై జర్నలిస్టు సంఘాల నాయకులు టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెలమ రాజేందర్,పినపాక నియోజకవర్గ తెలంగాణా యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజెయు)ఉపాధ్యక్షుడు రెడ్డి మహేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించేలా,వారిని ఇబ్బందులకు గురిచేసేలా కేసులు నమోదు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇటీవల జర్నలిస్టులపై నిజా నిజాలు పరిశీలించకుండా పెడుతున్న అక్రమ కేసుల గురించి వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమ సమాజ నిర్మాణం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ప్రజలతో ప్రజాప్రతినిధులతో మమేకమై పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఇది సభ్య సమాజానికి సిగ్గుచేటని వారు పేర్కొన్నారు.ఇటీవల జరిగిన ఒకే ఘటనకు సంబంధించి వేర్వేరు తేదీల్లో ఫిర్యాదులు రావడం,ఫిర్యాదు చేసిన సుమారు 40 రోజుల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వంటి అంశాలపై నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు.ఫిర్యాదు ఆలస్యానికి గల కారణాలను పరిశీలించకుండా కేసులు ఎలా నమోదు చేస్తున్నారో పోలీసులు స్పష్టత ఇవ్వాలని కోరారు.జర్నలిస్టులపై వరుసగా కేసులు నమోదవుతుండటానికి రాజకీయ ఒత్తిళ్లు కారణమవుతున్నాయా అనే అనుమానాలను కూడా వారు వ్యక్తం చేశారు.అయితే ఈ ఆరోపణలపై సంబంధిత పోలీసుల వైఖరి అర్థం కావట్లేదని,ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని,వార్తా సేకరణలో భాగంగా పనిచేసే జర్నలిస్టులపై కేసులు నమోదైనప్పుడు వాటి వెనుక ఉన్న వాస్తవాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఎటువంటి నిజ నిర్ధారణ లేకుండా ఈ మధ్య కాలంలో జర్నలిస్టులపై నమోదవుతున్నట్లు వారు పేర్కొన్నారు.జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టులపై నిజా నిజాలు పరిశీలించకుండా పెట్టే ఇటువంటి అక్రమ కేసులు సరికావని,అధికారులు నిజా నిజాలు పరిశీలించాలని లేనిపక్షంలో ఇటువంటి చర్యలను వ్యతిరేకిస్తూ తీవ్ర ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## టైనీ టాట్స్ హైస్కూల్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు






బతుకమ్మలతో విద్యార్థినుల నృత్యాలు..

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పోరు తెలంగాణ ఖమ్మం జిల్లా బ్యూరో నాగకృష్ణ,ఖమ్మం, అక్టోబర్ 10 :** స్థానిక బస్ డిపో రోడ్డులోని టైనీ టాట్స్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి, వాటి చుట్టూ సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విద్యార్థుల బతుకమ్మ పాటలు, నృత్యాలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు జరుపుకునే బతుకమ్మ పండుగలో ప్రతి రోజుకూ ఒక ప్రత్యేకత ఉంటుందని వివరించారు. బతుకమ్మ పండుగ వెనుక ఉన్న చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మన పండుగల విశిష్టతను తెలుసుకోవడంతో పాటు, తెలంగాణ సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐకమత్యం, సృజనాత్మకత, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు సబిత, నాగమణి, మంజుల, ఝాన్సీ, సత్యవతి, సంధ్య, అలేఖ్య, జ్యోతి, పర్వీన్, లక్ష్మి, పద్మజ, నాజియా, కవిత, మౌనిక, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలను అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం

**కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలుకు సిద్ధమవుతున్న**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**పోరు తెలంగాణ,ఖమ్మం, అక్టోబర్ 10 :** రాష్ట్ర ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ (Contempt of Court) చర్యలు తీసుకునేందుకు పిటిషనర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సిద్ధమవుతున్నారు. మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో టీడబ్ల్యూజేఎఫ్ (TWJF) యూనియన్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం జారీ చేసిన కీలక ఉత్తర్వుల గడువు ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులను అమలు చేయకపోవడం పై పిటీషనర్ మామిడి సోమయ్య తీవ్ర ఆవేదన చెందుతూ, ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను, ఆదేశాలను నిర్ణీత కాలంలోగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానికి ఉంటుంది. ఒకవేళ ఆ నిబంధనలను పాటించకపోతే, దానిని న్యాయవ్యవస్థను ధిక్కరించినట్లు భావిస్తూ 'కోర్టు ధిక్కరణ చట్టం,1971 (Contempt of Courts Act, 1971) కింద తగిన చర్యల కోసం బాధితులు కోర్టును ఆశ్రయించవచ్చు. అయితే రాష్ట్ర, జిల్లా మీడియా




అక్రెడిటేషన్ కమిటీలలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని సవాలు చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. కేసును విచారించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ కు అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)లలో ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆగస్టు మూడో తేదీన హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఆరు వారాల్లో గా అమలు చేయాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఆదేశాల అమలు గడువు ముగిసినా ఆదేశాలను అమలు చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో పిటీషనర్ మామిడి సోమయ్య తిరిగి హైకోర్టు ను ఆశ్రయించి రాష్ట్ర ప్రభుత్వం పై కోర్టు ధిక్కరణ కేసు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇటీవలి కాలంలో వివిధ ప్రభుత్వ విభాగాలు న్యాయస్థానాల ఆదేశాలను నిర్లక్ష్యం చేయడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే, తమకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, బాధ్యులైన ఉన్నతాధికారులపై కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేసేందుకు పిటిషనర్ మామిడి సోమయ్య తరఫు న్యాయవాదులు ముసాయిదా సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ పిటిషన్ హైకోర్టులో దాఖలు కానుంది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గానూ సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల డీపీఆర్వోలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చనున్నారు. ఈ ధిక్కరణ కేసు ద్వారానైనా ప్రభుత్వంలో కదలిక వచ్చి హైకోర్టు ఆర్డర్ అమలు అవుతుందా? లేక కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ యాక్ట్ ద్వారా జైలు పాలవుతారా?అనేది వేచి చూడాలి.

# ఓదెలలో విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ నిరసన

**కరెంట్ కోతలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ..**

**విద్యుత్ అధికారులకు వినతిపత్రం**

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి ఓదెల:** మండుతున్న ఎండలు.. అప్రకటిత విద్యుత్ కోతలు.. ప్రజల ఇబ్బందులు! ఓదెల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను నిరసిస్తూ శనివారం ఓదెల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కారు. భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని కరెంటు సకాలంలో అందించకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి అంతేకాకుండా ప్రజలను ఇబ్బందికి గురిచేస్తు ఉన్నారని



పేర్కొన్నారు బీఆర్ఎస్ నాయకులు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని, తరచూ విద్యుత్ నిలిచిపోవడానికి గల కారణాలను గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాల్సిన అధికారులు సమస్యలపై తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనతో ఓదెలలో విద్యుత్ సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు



సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ బోడ కుంటి నరేష్ చింతం వెంకటస్వామి, బోడకుంట మహేందర్, తీర్థాల కుమారస్వామి బోయ సదానందం గడ్డం శ్యామ్ చింత మొగిలి సూత్రాల శ్రావణ్ కుమార్ రాచర్ల కుమార్ తోపాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పది రూపాయల నాణేలతో హోండా యాక్టివా కొనుగోలు

**మూడేళ్ల సంకల్పం నెరవేర్పు: పది రూపాయల నాణేలతో రూ. 1.23 లక్షల హోండా యాక్టివా కొనుగోలు చేసిన లక్షెట్టిపేట వాసి బొడ్డు రవి జోసెఫ్!**

**పోరు తెలంగాణ పతినిధి:**లక్షెట్టిపేట అందరినీ ఆశ్చర్యపరిచిన వినూత్న కొనుగోలు.. మూడేళ్లుగా పది రూపాయల నాణేలను పొదుపు చేసి తన కలను సాకారం చేసుకున్న వైనం. జీవితంలో సొంత వాహనం కొనుగోలు చేయాలనేది ప్రతి ఒక్కరి కల. అయితే ఆ కలను నెరవేర్చుకోవడానికి ఎవరి మార్గం వారిది. లక్షెట్టిపేట చెందిన బొడ్డు రవి జోసెఫ్ అనే వ్యక్తి తాను అనుకున్న లక్ష్యాన్ని వినూత్న రీతిలో సాధించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు. గత మూడేళ్లుగా పది రూపాయల నాణేలను పట్టుదలతో కూడబెట్టి, సరికొత్త హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి



ఆదర్శంగా నిలిచారు. పది రూపాయల నాణేలతోనే బైక్ కొనాలనే గట్టి సంకల్పంతో ఈ ప్రయాణాన్ని ప్రారంభించారు. చిన్న వయసులో లేదా చిన్నమొత్తంలో ప్రారంభించిన పొదుపు ఎలా పెద్ద లక్ష్యాలను చేరుస్తుందో ఆయన నిరూపించారు. మూడేళ్ల పాటు రూపాయి రూపాయిగా, పది రూపాయల నాణేల రూపంలో దాచిన చిల్లర మొత్తాన్ని సేకరించి షోరూమ్‌కు తీసుకెళ్లారు. దాదాపు రూ. 1.23 లక్షల విలువైన సరికొత్త హోండా యాక్టివా వాహనాన్ని తేదీ పది నెలా పది సమయం పది గంటల పది నిమిషాల సమయానికి పది రూపాయల నాణేల ద్వారానే చెల్లించి సొంతం చేసుకున్నారు. ఇన్ని నాణేలను లెక్కబెట్టి మరీ బైక్ అప్పగించిన షోరూమ్ సిబ్బంది మరియు స్థానికులు ఈ వినూత్న కొనుగోలును చూసి ఆశ్చర్యపోయారు. ఈ వార్త ప్రస్తుతం ప్రాంతీయంగా చర్చనీయాంశంగా మారడంతో పాటు సోషల్ మీడియాలోనూ వైరల్ అవుతోంది.

# జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

**విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడి**

**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : ప్రతిభావంతులైన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాలు మంచి అవకాశాన్ని కల్పిస్తున్నాయని బాల్కొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2027--28 విద్యా సంవత్సరానికి సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 9,10 వ తరగతులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును 2026 అక్టోబర్ 15 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రవేశాలకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను వెల్లడించారు.ప్రవేశ తరగతి: 9వ తరగతి,విద్యా సంవత్సరం: 2027--28 దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుకు చివరి తేదీ: 15 అక్టోబర్ 2026 ప్రవేశ పరీక్ష తేదీ: 10 ఏప్రిల్ 2027,అధికారిక వెబ్‌సైట్: నవోదయ విద్యాలయ సమితి అధికారిక పోర్టల్ .ష్ట్రజూం://ఖుజశీఖుఖ.స్త్రశీజ.ఱఅ ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, సంబంధిత తరగతి మరియు విద్యా సంవత్సరానికి నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, అవసరమైన ధ్రువపత్రాలు తదితర వివరాలను పరిశీలించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు సహా అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ ప్రవేశ అవకాశంపై అవగాహన కల్పించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ కోరారు.



# రంగులతో ముస్తాబైన బతుకమ్మ ఘాట్ ప్రారంభోత్సవం

**అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగతో ఓదెల మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించాలని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ బతుకమ్మ ఆట స్థలాన్ని పాలకవర్గంతో కలిసి ముస్తాబు చేశారు ఇందులో భాగంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మ రోజున ముఖ్యఅతిథి గా విచ్చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విడతల వారీగా ఓదెల మండల కేంద్రంలో మరిన్ని అభివృద్ధి



కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమని అన్నారు. సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ గెలిచిన ఏడాదిలోపే లక్షల నిధులతో గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, సుందరమైన బతుకమ్మ ఘాటు, గ్రామపంచాయతీ , ప్రహరి గోడ, మహిళలు బతుకమ్మ పండుగ ఆటల పాటలతో ఆడి బతుకమ్మ నిమజ్జనం కోసం ఆరు లక్షలతో బతుకమ్మ ఘాటు మెట్లు పూర్తి చేశారు. గ్రామంలో బతుకమ్మ ఘాటు పర్యాటక శోభ సంతరించుకుంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ



పాలకవర్గం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత, కార్యదర్శి వెంకట లక్ష్మణ్,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,మాజీ ఎంపిటిసి లు బోడకుంట చిన్న స్వామి, శంకర్, తీర్థాల వీరన్న, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్, గోలి లింగారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచి ఉప సర్పంచ్లు సంపత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మడావి రాంబాయి స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి

**సరస్ మేళాలో ఎమ్మెల్యే హరీష్ బాబు పిలుపు....**

**పోరు తెలంగాణ అక్టోబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి హైదరాబాద్:** సెర్ఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్ మేళా--2026ను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శుక్రవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం ఉషేగాం గ్రామానికి చెందిన మడావి రాంబాయి ఏర్పాటు చేసిన డోక్రా ఆర్ట్ స్టాల్‌ను పరిశీలించారు. రాంబాయిని ఆదర్శంగా తీసుకుని మహిళలు సాధికారత దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సెర్ఫ్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరైన మాట్లాడుతూ, హస్తకళలు, చేనేతలు, సంస్కృతిని కాపాడుకున్నప్పుడే మన అస్తిత్వాన్ని కాపాడుకోగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో సెర్ఫ్ అధికారులు రవీందర్ రావు, కృష్ణమూర్తి, భవానీ శంకర్, కల్పన, కుమార్, డా. సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక నియోజకవర్గ BRS పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**తేదీ :-11-10-26 నా**

**సమయం:-ఉదయం 10గంటలకు**

**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ-పినపాక నియోజకవర్గ ప్రతినిధి) అశ్వాపురం అక్టోబర్ 10:-** పినపాక మాజీ శాసనసభ్యులు గౌ:శ్రీ రేగా కాంతారావు గారి ఆధ్వర్యంలో.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతతో పాటు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మీజ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ & పినపాక నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దిండిగల రాజేందర్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, హాజరవుతారు. కావున ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, ూజ,ూ, దీజ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సకాలంలో తప్పక హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. కోడి అమరేందర్ యాదవ్ అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.



# అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** సంస్కృతి సంప్రదాయాలు విభిన్న కార్యక్రమాలను పరిచయం చేయడంలో వైవిధ్యాన్ని కనబరిచే బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర,మదర్ థెరిస్సా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు కలిసి భారీ ఎత్తున పూల బతుకమ్మను అలంకరించిన తీరు పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది.బతుకమ్మ విశిష్టతను తెలియజేసే అనేక జానపద, భక్తి, ట్రెండింగ్ పాటలతో విద్యార్థులు చేసిన నృత్యాలు బాల్కొండ మండల కేంద్రం ప్రజలను మంత్రముగ్ధుల్ని చేశాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కే.రామలక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయులు కే.సుబ్బారెడ్డి, కే.నరసింహా రెడ్డి లు పాల్గొన్నారు.

# ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (పోరు తెలంగాణ న్యూస్:) :** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డు కల్కి నగర్ ఐదోవ వీధిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం. బతుకమ్మ పాట పాడుతూ బతుకమ్మ ఆడుకోవడం జరిగింది, ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ఎంగిలిపూల బతుకమ్మతో ఘనంగా బతకమ్మ మొదటిరోజు సాంప్రదాయపద్ధంగా నిర్వహించుకోవడం జరిగిందని బతుకమ్మ అంటే బతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ పండుగ అంటారని తెలిపారు, ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ కల్కి నగర్ ఐదోవ వీధిలో బతుకమ్మ సంబరాలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.ద

# ఎస్జిఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాలికల క్రికెట్ రాష్ట్రస్థాయిలో బాల్కొండ మైనారిటీ విద్యార్థిని ఎంపిక



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ఎస్జిఎఫ్ క్రికెట్ అండర్ 17 ఇయర్స్ బాలికల విభాగంలో బాల్కొండ మైనార్టీ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఈర తబస్సుం రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది. 26వ తేదీ రోజున జిల్లా కేంద్రం నిజామాబాద్ నవ్య భారతి పాఠశాలలో జరిగిన అండర్ 17 ఇయర్స్ బాలికల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి, నిజామాబాద్ జిల్లా జట్టులో చోటు సంపాదించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి,పీడీలు సుజాత,సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 ఇయర్స్ క్రికెట్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి ఎంపికకు కృషి చేసిన పీడీ లను,విద్యార్థినిని పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

# దీక్ష దివస్,అశోక విజయదశమి వర్షవాస్ వేడుకలను ఘనంగా జరపాలి

**బౌద్ధ సంఘాల నేతల పిలుపు....**



**పోరు తెలంగాణ అక్టోబర్ 10:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బౌద్ధులు తమ గ్రామాల్లో పంచశీల జెండాలు ఎగురవేసి దీక్ష దివస్, అశోక విజయదశమి, వర్షవాస్ ముగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ పిలుపునిచ్చారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కార్యక్రమాల వివరాలు అక్టోబర్ 14 గ్రామాల్లో పంచశీల జెండాలు ఎగురవేసి దీక్ష దివస్ నిర్వహణ అక్టోబర్ 20 అశోక విజయదశమి అక్టోబర్ 26 వర్షవాస్ ముగింపు కార్యక్రమం అక్టోబర్ 27 సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని మీరాతాయి అంబేద్కర్ దీక్షాభూమిలో కార్యక్రమం అక్టోబర్ 29 ధమ్మ చక్ర ప్రవర్తన దినోత్సవం అలాగే ఈ నెల 13 నుంచి 17 వరకు మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో జరిగే అంతర్రాష్ట్ర సమతా సైనిక్ దళ్ కార్యక్రమంలో జిల్లా నుంచి అధిక సంఖ్యలో యువకులు, విద్యావంతులు పాల్గొనాలని కోరారు. ధమ్మ చక్ర ప్రవర్తన దినోత్సవాలకు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్, వర్షవాస్ కమిటీ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు రాజేశ్వర్ సహా పలువురు బౌద్ధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భీమారం లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆకట్టుకున్న రంగురంగుల పూల బతుకమ్మలు.





**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 10 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు భీమారం మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పూల పండుగ సందర్భంగా మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళల ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ . తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. ఈ వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# ఓదెల లోఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

ఆటపాటలతో సందడి చేసిన మహిళలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా ఓదెల తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఓదెల మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల ఆటపాటలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా బతుకమ్మ పాటలు, మహిళల సందడ...

# సంప్రదాయాల బతుకమ్మ పాట

రచన: పొనకంటి దక్షిణామూర్తి .



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో
బంగారు బతుకమ్మ ఉయ్యాలో
తెలగాణ పర్వాన ఉయ్యాలో
వలనొప్పు బతుకమ్మ ఉయ్యాలో
ఎంగిలి పూలతో ఉయ్యాలో
ఏడాది కోసారి ఉయ్యాలో
తీరొక్క పూలతో ఉయ్యాలో
తనరారు బతుకమ్మ ఉయ్యాలో
ఆడపడుచు లంతా ఉయ్యాలో
ఆడేటి బతుకమ్మ ఉయ్యాలో
కోటి గొంతులెత్తి ఉయ్యాలో
పాడేటి బతుకమ్మ ఉయ్యాలో
కళ్ళు చెదిరి పోయే ఉయ్యాలో
కాంతులు మాకొద్దు ఉయ్యాలో
గుండె లాగిపోయే ఉయ్యాలో
శబ్దాలు మాకొద్దు ఉయ్యాలో
దిక్కులదిరి పోయే ఉయ్యాలో
డి.జె పాటలొద్దు ఉయ్యాలో
దప్పుల చప్పట్ల ఉయ్యాలో
ఆటా పాటా ముద్దు ఉయ్యాలో
తొమ్మిది రోజులు ఉయ్యాలో
తోరమౌ బతుకమ్మ ఉయ్యాలో
సబ్బండ వర్ణాల ఉయ్యాలో
సద్దుల బతుకమ్మ ఉయ్యాలో

# వందే భారత్ vs అమృత్ భారత్ ఏ రైలు బెస్ట్? టికెట్ ధరలు, వేగం, సౌకర్యాల్లో అసలు తేడాలు ఇవే!



వందే భారత్, అమృత్ భారత్ రెండూ భారతీయ రైల్వే ఆధునికీకరణలో ముఖ్యమైన భాగాలు. అయితే ఈ రైళ్లు ఒకే రకమైన ప్రయాణికుల కోసం రూపొందించినవి కావు. వందే భారత్ వేగం, ఏసీ ప్రయాణం, ప్రీమియం సౌకర్యాలకు.. భారతీయ రైల్వేలో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందించేందుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్, అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వంటి కొత్త తరం రైళ్లను ప్రవేశపెట్టారు. ఈ రెండు రైళ్లు ఆధునిక సాంకేతికతతో రూపొందించినవే అయినప్పటికీ.. వీటి లక్ష్యం, టికెట్ ధరలు, కోచ్‌ల ఏర్పాటు, వేగం, ప్రయాణికులకు అందించే సౌకర్యాల్లో చాలా తేడాలు ఉన్నాయి. వందే భారత్ రైలు వేగవంతమైన, ఏసీ ప్రయాణానికి ప్రాధాన్యం ఇస్తే.. అమృత్ భారత్ రైలు తక్కువ ఖర్చుతో సుదూర ప్రయాణం చేయాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. మరి ఈ రెండు రైళ్లలో ఏది మీకు అనుకూలం? వాటి మధ్య ఉన్న ముఖ్యమైన తేడాలను ఇప్పుడు తెలుసుకుందాం.

1. వందే భారత్, అమృత్ భారత్.. ప్రధాన తేడా ఇదే!

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానంగా వేగం, సౌకర్యం కోరుకునే ప్రయాణికుల కోసం రూపొందించారు. ఇందులో సాధారణంగా ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ సదుపాయాలు ఉంటాయి. వందే భారత్ స్లీపర్ వెర్షన్‌లో సుదూర ప్రయాణాలకు ఏసీ బెర్తులు కూడా అందుబాటులో ఉంటాయి. మరోవైపు, అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఏసీ కోచ్‌లు ఉండవు. జనరల్, స్లీపర్ తరగతుల ద్వారా తక్కువ బడ్జెట్‌లో ప్రయాణించాలనుకునే వారికి ఇది అనుకూలంగా ఉంటుంది.

2. కోచ్‌ల విషయంలో ఏ రైలులో ఎలాంటి సదుపాయాలు ఉంటాయి?

వందే భారత్ రైలులో ప్రయాణికుల సౌకర్యానికి అనుగుణంగా ఆధునిక కోచ్‌లు ఉంటాయి. కూర్చొని ప్రయాణించే వారికి ఏసీ చైర్ కార్, మరింత ప్రీమియం సదుపాయాలు కోరుకునేవారికి ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ అందుబాటులో ఉంటాయి. స్లీపర్ వెర్షన్‌లో పడుకుని ప్రయాణించే సౌకర్యం ఉంటుంది. అమృత్ భారత్ రైలులో సాధారణంగా జనరల్ క్లాస్, నాన్-ఏసీ స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. రైల్వే వివరాల ప్రకారం..

# నవరాత్రి మండపాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

నిబంధనలు పాటించాలని

ఎస్పీ నితికా పంత్ సూచన....



**పోరు తెలంగాణ అక్టోబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లాలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, మండపాల నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించే నిర్వాహకులు జూశీశ్రీఅఎవ-జూశీకీఖ్రీ.ంజూశీశ్రీఅఎవ. స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పోలీసు అధికారులు మండప స్థలాన్ని స్వయంగా పరిశీలించిన తర్వాతే అనుమతులు ఇస్తారు. అనుమతి పొందిన తర్వాతే విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టాలని ఆమె తెలిపారు. నిర్వాహకులు పాటించాల్సిన నిబంధనలు ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలి రహదారులు, కాలిబాటలను ఆక్రమించరాదు భద్రత కోసం ప్రతి మండపం వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి విద్యుత్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి; షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి డీజే సౌండ్ పూర్తిగా నిషేధం ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు, వివాదాస్పద పాటలు, రెచ్చగొట్టే అంశాల ప్రసారం చేయరాదు భద్రత, క్రమశిక్షణ కోసం వాలంటీర్లను నియమించి, వారి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలి ఉత్సవాల సమయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, నిర్ధారణ కాని వార్తలు, సందేశాలు, వీడియోలను ఫార్వర్డ్ చేయవద్దని ఎస్పీ కోరారు. ప్రజలు సంయమనం పాటిస్తూ ఇతరుల మత విశ్వాసాలను గౌరవించాలన్నారు. అత్యవసర పరిస్థితి ఎదురైనా, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే డయల్ 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# శ్యామ్ నాయక్‌కు ఇప్ప రమేష్ జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాసేవలో మరిన్ని విజయాలు

సాధించాలని ఆకాంక్ష....



**పోరు తెలంగాణ అక్టోబర్ 10: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ జన్మదినం సందర్భంగా రెబ్బెన మండలం పులికుంట గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఇప్ప రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇప్ప రమేష్ మాట్లాడుతూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం రాజకీయ నాయకుల ప్రధాన బాధ్యత అని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, ఇక్కడి అభివృద్ధికి విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూడటంతో పాటు, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా నాయకులు చొరవ చూపాలన్నారు. పదవులు, హోదాల కంటే ప్రజల ఆదరాభిమానాలు, వారి కోసం చేసే సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని ఇప్ప రమేష్ అభిప్రాయపడ్డారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని, గిరిజనులు, రైతులు, నిరుపేదలు, యువతకు మెరుగైన అవకాశాలు అందాలని ఆకాంక్షించారు. శ్యామ్ నాయక్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ఈ జన్మదినం కొత్త ఉత్సాహాన్ని, ప్రజాసేవకు మరింత స్ఫూర్తిని ఇవ్వాలని ఇప్ప రమేష్ కోరుకున్నారు.

# అంతర్జాతీయ పురస్కార గ్రహీత షహనాజ్ బేగం కు ఘన సన్మానం

పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ వారి

ఆధ్వర్యంలో నిర్వహణ.





**భద్రాద్రి కొత్తగూడెం,(పోరు తెలంగాణ- పినపాక నియోజకవర్గ ప్రతినిధి-వల్లెపోగు రాము) అశ్వాపురం అక్టోబర్ 10:-** అశ్వాపురం మండలకేంద్రంలో మంచికంటినగర్ నందు అరిఫా, రోషిని అండ్ రీమా వృద్ధాశ్రమాన్ని పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ వారు శనివారం సందర్శించినారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం కు అంతర్జాతీయ శాంతి, ప్రతిభ పురస్కారం వరించినందుకు . ఆశ్రమ నిర్వాహకురాలుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించినారు. ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎస్ కె రెహమాన్ మాట్లాడుతూ, ఇటువంటి అరుదైన అంతర్జాతీయ పురస్కారం తమ ముస్లిం సోదరికి దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ పురస్కారం ఒక ఆశ్రమానిదే కాకుండా అశ్వాపురం మండలం, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణంగా నిలిచినదిగా వారు సంతోషం వ్యక్తపరిచినారు, కులమతాలకతీతంగా చేస్తున్న సేవకు తమ వెల్ఫేర్ సొసైటీ తరపున సహకారం అందిస్తామన్నారు, మా కమ్యూనిటీలో కూడా ఇటువంటి సేవలను అందిస్తూ వడిదుడుకులు భరిస్తూ అందరితో సమానంగా అంతర్జాతీయ శాంతి మరియు ప్రతిభ పురస్కరం. అందు కోవడం గర్వించదగినదిగా పేర్కొన్నారు. ఒకరు ఇద్దరు వృద్ధులు ఇంట్లో ఉంటేనే వారిని ఛీదరించుకుంటున్నా బిడ్డలు ఉన్న సమాజంలో ఎంతోమంది వృద్ధులను అక్కున చేర్చుకుని వారి చివరి రోజులలో సేవలందిస్తూ వారికి సపర్యాలు చేస్తూ కన్న బిడ్డల ఆకలిని తీరుస్తూ అమ్మలకు అమ్మగా నిలుస్తున్న ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి షైనాజ్ బేగం ను కన్న తల్లిదండ్రులు గొప్ప వారిని సేవగుణంలో తనకు తానే చాటి అని మరెన్నో పురస్కారాలు తన అందుకోవాలని మనసారా కోరుకుంటున్నామని శు భాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో. పాల్వంచ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎస్.కె రెహమాన్, ట్రెజరీ గౌసిద్దీన్, జనరల్ సెక్రెటరీ ఎస్.కె కాజా మియా, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి యూసఫ్ మరియు ఆశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

# ఈ ఇన్ఫర్మేషన్ ఎలా అందింది సార్.. వాహనాల తనిఖీలో పోలీసులకు షాకింగ్ ఘటన..!



పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారా..? ఈ తనిఖీల్లో పోలీసులకు ఓ షాకింగ్ ఘటన ఎదురైంది. పదేళ్లు కావస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు ఎదురు కావడంపై పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నారు. అయితే పోలీసుల టాలెంట్ మామూలుగా లేదుగా అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. తాజాగా ఈ ఘటన.. నోట్ల రద్దు జరిగి దాదాపు పదేళ్లు కావస్తున్నా.. పాత రూ.500, రూ.1,000 నోట్ల భారీ కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌లో ఓ వ్యక్తి వద్ద రూ.1.44 కోట్ల విలువైన రద్దయిన నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్త కరెన్సీ ఇప్పిస్తామని చెప్పి పాత నోట్లను సేకరిస్తున్న ముఠాతో అతడికి సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

**హాపూర్‌లో పోలీసుల తనిఖీలు.. నల్ల బ్యాగులో భారీగా పాత నోట్లు:**

ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లా పరిధిలో అక్టోబర్ 7, 2026 రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఘజియాబాద్ నుంచి మీరట్ వైపు మోటార్‌సైకిల్‌పై వెళు _న్న దేవేంద్ర రుహేలా అనే 44 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అడ్డుకున్నారు. అతడి వద్ద ఉన్న నల్ల బ్యాగును తనిఖీ చేయగా, పెద్ద మొత్తంలో పాత రూ.500, రూ.1,000 నోట్లు బయటపడ్డాయి. పోలీసులు స్వాధీనం చేసుకున్న నోట్ల విలువ మొత్తం రూ.1.44 కోట్లు అని హాపూర్ పోలీసు అధికారులు వెల్లడించారు.

**రూ.1.44 కోట్లలో ఎన్ని రూ.500, రూ.1,000 నోట్లు ఉన్నాయి?**

పోలీసులు స్వాధీనం చేసుకున్న పాత కరెన్సీ వివరాలు ఇలా ఉన్నాయి. పాత రూ.1,000 నోట్లు -రూ.1.27 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో 1,000 రూపాయల నోట్ల 127 కట్టలు ఉన్నాయి. అలాగే పాత రూ.500 నోట్లు రూ.17 లక్షలు ఉండగా, ఇందులో 500 రూపాయల నోట్ల 34 కట్టలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం రూ.1,44,00,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నోట్లను లెక్కించేందుకు పోలీసులు సమీపంలోని పెట్రోల్ బంకు నుంచి కరెన్సీ లెక్కించే యంత్రాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది.

కొత్త నోట్లు ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్నారా?

పోలీసుల అనుమానం ప్రకారం, దేవేంద్ర రుహేలా మరో ఇద్దరితో కలిసి పాత కరెన్సీ నోట్ల మార్పిడి పేరుతో వ్యవహారాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాత నోట్లను తమకు అప్పగిస్తే వాటి స్థానంలో కొత్త కరెన్సీ ఇప్పిస్తామని కొందరిని నమ్మించి, వారి నుంచి నోట్లను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో లక్నోకు చెందిన రవి అలియాస్ విక్రాంత్ శ్రీవాస్తవ, ఘజియాబాద్‌కు చెందిన అవినాశ్ పాండే పేర్లను కూడా కేసులో ప్రస్తావించారు. ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి వివరాలు, ఇతర వ్యక్తుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

**ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు?**

ఈ ఘటనకు సంబంధించి భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్ 318(4), సెక్షన్ 317(2), అలాగే Specified Bank Notes (Cessation of Liabilities) Act, 2017లోని సెక్షన్లు 5, 7 కింద కేసు నమోదు చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. స్వాధీనం చేసుకున్న పాత నోట్లను, ఇతర సంబంధిత వస్తువులను పోలీసులు సీజ్ చేశారు. ఈ వ్యవహారంపై ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ముఠాలో మరెవరైనా ఉన్నారా? ఇంత పెద్ద మొత్తంలో పాత నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటిని ఎవరికి అందించాలనుకున్నారు? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**2016 నోట్ల రద్దు తర్వాత పాత రూ.500, రూ.1,000 నోట్ల పరిస్థితి ఏమిటి?**

2016 నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం పాత రూ.500, రూ.1,000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఆ తర్వాత ఆ నోట్లు సాధారణ లావాదేవీల్లో చెల్లుబాటు కావడం నిలిచిపోయింది. అయితే, ఆ నోట్లను ఇప్పటికీ కొత్త కరెన్సీగా మార్చుకోవచ్చని ఎవరైనా చెబితే అలాంటి వాగ్దానాలను నమ్మి డబ్బులు లేదా పాత నోట్లు అప్పగించకూడదు. పాత నోట్లకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు వర్తిస్తాయి. అనుమానాస్పద మార్పిడి వ్యవహారాలపై పోలీసులకు సమాచారం ఇవ్వడం మంచిది. నోట్ల రద్దు జరిగిన దాదాపు పదేళ్ల తర్వాత కూడా రూ.1.44 కోట్ల విలువైన పాత కరెన్సీ నోట్లు బయటపడటం చర్చనీయాంశంగా మారింది. హాపూర్‌లో పట్టుబడిన వ్యక్తి వద్దకు అంత భారీ మొత్తంలో నోట్లు ఎలా వచ్చాయి? కొత్త కరెన్సీ ఇప్పిస్తామనే పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడ్డారా? ఈ ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తులో సమాధానాలు లభించాల్సి ఉంది.

# పండుగ ప్రయాణికులకు గుడ్‌న్యూస్ ఈ ప్రత్యేక రైళ్లలో వందల బెర్తులు ఖాళీ! పూర్తి వివరాలు ఇవే



దక్షిణ మధ్య రైల్వే ప్రకారం, ప్రత్యేక రైళ్లలో బెర్తుల లభ్యత ప్రయాణికులు చేసుకునే రిజర్వేషన్ల ఆధారంగా నిరంతరం మారుతూ ఉంటుంది. అందువల్ల ప్రెస్ ప్రకటనలో చూపిన సంఖ్యలు ప్రస్తుతం కూడా అలాగే ఉంటాయని భావించకూడదు. ప్రయాణికులు తమకు.. పండుగల సీజన్‌లో సొంతూళ్లకు వెళ్లాలనుకునే రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే కీలక సమాచారం వెల్లడించింది. అక్టోబర్, నవంబర్ 2026 నెలల్లో వివిధ గమ్యస్థానాలకు నడుపుతున్న ప్రత్యేక రైళ్లలో అందుబాటులో ఉన్న బెర్తుల వివరాలను ప్రకటించింది. చెర్లపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల నుంచి ప్రయాణించే వారికి ఈ సమాచారం ఉపయోగపడనుంది. కొన్ని ప్రత్యేక రైళ్లలో వందల సంఖ్యలో బెర్తులు అందుబాటులో ఉండగా, సిర్పూర్ కాగజ్‌నగర్--సికింద్రాబాద్, సికింద్రాబాద్--సిర్పూర్ కాగజ్‌నగర్ రైళ్లలో రోజువారీ ప్రయాణాలకు కూడా బెర్తులు ఉన్నట్లు రైల్వే వెల్లడించింది. దక్షిణ మధ్య రైల్వే 2026 అక్టోబర్ 9న విడుదల చేసిన ప్రెస్ ప్రకటన ప్రకారం.. ప్రయాణికులు తమకు అవసరమైన తేదీకి అందుబాటులో ఉన్న బెర్తులను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. అయితే, రిజర్వేషన్లు పెరిగే కొద్దీ ఖాళీల సంఖ్య మారుతుందని రైల్వే స్పష్టం చేసింది.

చెన్నై, తిరువణ్ణామలై వైపు వెళ్లే రైళ్లలో బెర్తుల వివరాలు:

చెర్లపల్లి నుంచి తిరువణ్ణామలై వెళ్లే ప్రత్యేక రైలు నంబర్ 07001లో అక్టోబర్ 29న 260 బెర్తులు, నవంబర్ 5న 417, నవంబర్ 12న 190, నవంబర్ 19న 224, నవంబర్ 26న 368 బెర్తులు అందుబాటులో ఉన్నాయి. అలాగే, చెర్లపల్లి నుంచి సెంగోట్టై వెళ్లే ప్రత్యేక రైలు నంబర్ 07191లో అక్టోబర్ 23న 376 బెర్తులు, అక్టోబర్ 30న 606, నవంబర్ 6న 402, నవంబర్ 13న 557, నవంబర్ 20న 601, నవంబర్ 27న 624 బెర్తులు ఖాళీగా ఉన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు ముఖ్య సమాచారం:

బెంగళూరు, నైరుతి ప్రాంతాల వైపు ప్రయాణించే వారికి కూడా రైల్వే బెర్తుల వివరాలను వెల్లడించింది.

# యూపీఐ ద్వారా పీఎఫ్ విత్ డ్రా ఫీచర్‌పై కొత్త అప్డేట్ అప్పటినుంచే సేవలు క్లారిటీ వచ్చేసింది..!

ఈపీఎఫ్ ఖాతాదారులలో ప్రస్తుతం ఒక సందేహం నెలకొంది. ఏటీఎం, యూపీఐ ద్వారా పీఎఫ్ నిధులు ఉపసంహరించుకునే సదుపాయం ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ఈ ప్రశ్నలకు సంబంధించి ఇప్పుడు పూర్తి స్పష్టత వచ్చింది. ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉండగా.. ప్రారంభానికి రంగం సిద్ధమైంది. యూపీఐ ద్వారా పీఎఫ్ బ్యాలెన్స్ విత్ డ్రా చేసుకునే సదుపాయం ఎప్పటినుండి అందుబాటులోకి వస్తుందనే దానిపై ఈపీఎఫ్ఓ ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది జూలై 1 నుండి ఈ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని తొలుత ఈపీఎఫ్ఓ భావించింది. కానీ పీఎఫ్ సంస్థ సిస్టమ్ అప్‌గ్రేడేషన్ చేపట్టిన క్రమంలో యూపీఐ విత్ డ్రా ఫీచర్ తీసుకురావడంలో జాప్యం జరిగింది. ఇది అందుబాటులోకి వస్తే పీఎఫ్ విత్ డ్రా మరింత సులువవుతుంది. దీంతో ఈ ఫీచర్ కోసం ఈపీఎఫ్ఓ ఖాతాదారులు ఎదుచరూస్తున్నారు. ఈ క్రమంలో ఖాతాదారులకు గుడ్ న్యూస్ అందింది. త్వరలోనే ఈ ఫీచర్ రానుందని తెలుస్తోంది. ఈ మేరకు ప్రారంభానికి ముహూర్తం కూడా ఖరారు అయినట్లు సమాచారం.



యూపీఐ ద్వారా విత్ డ్రా ఎలా..?

ప్రస్తుతం బ్యాంకుల సహకారంతో యూపీఐ విత్ డ్రా ఫీచర్‌పై టెస్టింగ్ జరుగుతోంది. ఈ పనులు కూడా దాదాపు ముగియడంతో ఇక ప్రారంభమే తరువాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ సదుపాయం అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. ఇందుకోసం ఒక కొత్త యాప్‌ను తీసుకురానున్నారు. ఈ యాప్ భీమ్ యాప్‌తో పాటు ఇతర యూపీఐ యాప్స్‌తో అనుసంధానించబడి ఉంటుంది. దీంతో ఆ యాప్ ద్వారా పీఎఫ్ బ్యాలెన్స్‌లో 75 శాతాన్ని యూపీఐ విధానం ఉపయోగించి ఖాతాదారులు విత్ డ్రా చేసుకోవచ్చు. పీఎఫ్ ఖాతాలో కనీసం 25 శాతం బ్యాలెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఈ నిబంధనల వల్ల మొత్తం విత్ డ్రా చేసుకోలేరు. మిగిలిన సొమ్మును ఎప్పుడైనా యూపీఐ ద్వారా ఉపసంహరించుకోవచ్చు.

ఏటీఎం సదుపాయం ఎప్పుడు?

ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్ 3.0కి మైగ్రేషన్ ఇంకా జరుగుతోంది. ఇది పూర్తయిన వెంటనే యూపీఐతో పాటు ఏటీఎం ద్వారా నిధుల ఉపసంహరణ సదుపాయం అందుబాటులోకి రానుంది. ఈ మైగ్రేషన్ పూర్తయిన తర్వాత వెబ్‌సైట్ స్థిరంగా, ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా పనిచేస్తుందని నిర్ధారించుకున్న తర్వాతే ఈ కొత్త సేవలను ప్రారంభించనున్నారు. కేవలం వెబ్‌సైట్ మైగ్రేషన్ మాత్రమే కాకుండా.. ఈ సదుపాయాన్ని బ్యాంకులకు అనుసంధానించడం, యూపీఐ కోసం ప్రత్యేక అప్లికేషన్ లేదా వెబ్‌సైట్‌లో అదనపు కార్యాచరణను అభివృద్ధి చేయడం వంటి పనులు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియలు ప్రస్తుతం శరవేగంగా జురుగుతున్నాయి. డిసెంబర్ నుంచి యూపీఐ, ఏటీఎం విత్ డ్రా సదుపాయాలు వచ్చే అవకాశముంది. ఇవి అందుబాటులోకి వస్తే పీఎఫ్ డబ్బులు విత్ డ్రా మరింత సులువుకానుంది. ప్రస్తుతం పీఎఫ్ క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నాక అకౌంట్లో జమ కావడానికి మూడు రోజుల సమయం పడుతుంది. యూపీఐ విత్ డ్రా ఫీచర్ అందుబాటులోకి వస్తే.. కేవలం గంటల్లోనే క్లెయిమ్ సెటిల్ అవుతుంది.

# మీరు వెళ్లాల్సిన ట్రైన్ సడెన్‌గా రద్దయిందా..? రైల్వేశాఖ కొత్త రీఫండ్ రూల్స్..

రైల్వేశాఖ అనివార్య పరిస్థితుల్లో మీరు ప్రయాణించాల్సిన రైలు రద్దు చేసే హక్కు ఉంటుంది.




ఇలాంటి సమయంలో బుకింగ్ చేసుకున్న టికెట్ ఏమవుతుందనే అనుమానం చాలామందికి ఉంటుంది. టికెట్ ఛార్జి పూర్తిగా రీఫండ్ అవుతుందా..? లేకపోతే క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయా? అనే సందేహాలు చాలామందిలో ఉంటాయి. వాటికి సమాధానాలు ఇందులో చూద్దాం.ట్రైన్లలో రోజూ లక్షలాది మంది ప్రయాణం చేస్తూ ఉంటారు. కొన్నిసార్లు వరదలు, భారీ వర్షాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు ప్రజల నిరసనలు, వివిధ సాంకేతిక కారణాలతో రైల్వేశాఖ సడెన్‌గా రైళ్లను రద్దు చేస్తూ ఉంటుంది. ఇలాంటి సమయంలో రిజర్వేషన్ టికెట్ల సంగతి ఏంటని ప్రయాణికులు ఆందోళన పడుతుంటారు. రైల్వేశాఖ స్వయంగా వివిధ కారణాలతో ట్రైన్లను రద్దు చేస్తే.. మీరు టికెట్ క్యాన్సిల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆటోమేటిక్‌గా రైల్వేశాఖ టికెట్లన్నీ క్యాన్సిల్ చేసి ప్రయాణికులకు పూర్తి రీఫండ్ అందిస్తుంది. ఈ నగదు ఆటోమేటిక్‌గా మీ బ్యాంక్ అకౌంట్లో జమ అవుతుంది. ఇందుకోసం టికెట్ డిపాజిట్ రసీదు(టీడీఆర్) దాఖలు చేయాల్సిన అవసరం ఉండదు. ఆఫ్‌లైన్‌లో టికెట్లు పొందినవారు మాత్రం రిజర్వేషన్ కౌంటర్లకు వెళ్లి నగదు పొందాల్సి ఉంటుంది.

**పూర్తి రీఫండ్ పొందాలంటే..?**

రైల్వేశాఖ రైళ్లను రద్దు చేస్తే మీ నుంచి ఒక్క రూపాయి కూడా టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీ తీసుకోరు. టికెట్ ధర మొత్తం పూర్తిగా రీఫండ్ అవుతుంది. కొన్నిసార్లు రీఫండ్ అమౌంట్ వెంటనే అకౌంట్లో పడితే.. మరికొన్నిసార్లు 3 నుంచి 7 రోజులు పట్టవచ్చు. ఆఫ్‌లైన్‌లో టికెట్లు పొందిన రద్దు చేసుకున్నవారికి కంప్యూటరైజ్డ్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (ౡ=ూ) ద్వారా రీఫండ్ అవుతుంది. ఆన్‌లైన్‌లో టికెట్లు పొందినవారు మీ రీఫండ్ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ అకౌంట్ తెరిచి అందులో ట్రాన్సాక్షన్లు ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత టికెట్ రీఫండ్ స్టేటస్ ఆప్షన్ ఎంచుకోవాలి. అక్కడ మీ రీఫండ్ స్టేటస్ కనిపిస్తుంది. అయితే రైల్వేశాఖ ట్రైన్ రద్దు చేయని పక్షంలో ప్యాసింజర్ టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే రూల్స్ మరోలా ఉంటాయి.

**కొత్త క్యాన్సిలేషన్ రూల్స్**

రైల్వేశాఖ రద్దు చేసిన రైళ్ల సంగతి అలా ఉంచితే.. ప్యాసింజర్ తమ ప్రయాణాన్ని రద్దు చేసుకోవడానికి సంబంధించి క్యాన్సిలేషన్ రూల్స్‌లో రైల్వేశాఖ మార్పులు చేసింది. రైలు బయలుదేరడానికి 48 గంటల ముందు వరకు కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే గరిష్ట రీఫండ్ గతంలో లభించేది. కొత్త నిబంధనల ప్రకారం ఈ గడువును 72 గంటలకు పెంచారు. అంటే గరిష్ట రీఫండ్ పొందాలంటే రైలు ప్రయాణానికి 72 గంటల ముందుగానే టికెట్‌ను రద్దు చేసుకోవాలి. రైలు బయల్దేరడానికి ముందు 72 గంటల నుండి 24 గంటల మధ్య రద్దు చేసుకుంటే టికెట్ ధరలో 25 శాతం క్యాన్సిలేషన్ ఛార్జీలు విధిస్తారు. మిగతా 75 శాతం రీఫండ్ లభిస్తుంది. 24 గంటల నుండి 8 గంటల్లోపు రద్దు చేసుకుంటే టికెట్ ధరలో 50 శాతం క్యాన్సిలేషన్ ఛార్జీ విధిస్తారు.

# డీమార్ట్ బిజినెస్ సీక్రెట్ ఇదే తక్కువ ధరలకు అమ్మినా వేల కోట్ల లాభాలు ఎలా?




కేవలం ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్మడం శాశ్వత విజయానికి హామీ ఇవ్వదు. మారుతున్న వినియోగదారుల కొనుగోలు అలవాట్లు, పోటీ కంపెనీల నుండి లభించే తగ్గింపులు, పెరుగుతున్న ఉద్యోగులు, రవాణా ఖర్చులు, ఇంకా కొత్త శాఖలను తెరవడానికి అవసరమైన పెట్టుబడి - ఇవన్నీ లాభాలను ప్రభావితం చేస్తాయి. మనం సూపర్ మార్కెట్‌కు వెళ్ళినప్పుడు ఇతర దుకాణాలతో పోలిస్తే డీమార్ట్‌లో చాలా వస్తువులు చాలా తక్కువ ధరకు లభిస్తాయి. చాలా మంది ముఖ్యంగా కిరాణా సామాగ్రి, సబ్బు, బిస్కెట్లు, వంట నూనె కొనడానికి డి-మార్ట్‌ను ఇష్టపడతారు. డి-మార్ట్ వినియోగదారులకు ఉత్పత్తులను ఇంత తక్కువ ధరలకు అందించి ఎలా లాభం సంపాదిస్తుంది? ప్రతి ఉత్పత్తిని అధిక ధరకు అమ్మడం ద్వారా మాత్రమే అది లాభం పొందుతుందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆ సంస్థ వ్యాపార వ్యూహంలో ఉన్నాయి. తక్కువ ధరలు, అధిక అమ్మకాలు, ఖర్చులపై పటిష్టమైన నియంత్రణ, వేగవంతమైన సరుకు మార్పిడి దాని విజయానికి పునాదులు.

**హోల్‌సేల్‌గా కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

తయారీదారుల నుండి నేరుగా, పెద్దమొత్తంలో వస్తువులను కొనుగోలు చేయడమే డి-మార్ట్ అతిపెద్ద వ్యూహం. ఉదాహరణకు ఒక చిన్న దుకాణం కేవలం 100 సబ్బు పెట్టెలను కొనుగోలు చేస్తే, డి-మార్ట్ వంటి పెద్ద సంస్థ వేల పెట్టెలను ఆర్డర్ చేస్తుంది. ఈ పెద్ద ఆర్డర్ కారణంగా తయారీదారులు కంపెనీకి మంచి తగ్గింపును ఇస్తారు. దీనివల్ల కొనుగోలు ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఉదాహరణకు డి-మార్ట్ రూ.100 కొనుగోలు ధర గల ఒక వస్తువును రూ. 95కు కొని, హోల్‌సేల్ ద్వారా రూ. 98కు అమ్ముతుంది. అయినప్పటికీ, వారికి ప్రతి వస్తువుపై రూ. 3 లాభం వస్తుంది. వినియోగదారుడు కూడా ఆ వస్తువును మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే పొందుతాడు. (ఇది కేవలం అవగాహన కోసం ఇచ్చిన ఉదాహరణ మాత్రమే. కంపెనీ ప్రత్యక్ష లాభాన్ని ఈ విధంగా లెక్కించరు).

తక్కువ లాభం, కానీ అధిక అమ్మకాల గణాంకాలు:

ఒక వస్తువుపై రూ. 10 లాభం సంపాదించడానికి బదులుగా, అదే వస్తువును తక్కువ లాభంతో ఎక్కువ పరిమాణంలో అమ్మితే, మొత్తం లాభం ఎక్కువగా ఉంటుందని ఈ కంపెనీ నిరూపించింది. ఉదాహరణకు మీరు ఒక వస్తువుపై రూ. 5 లాభం పొందుతున్నారనుకుందాం. మీరు ఒక రోజులో 100 వస్తువులు అమ్మితే, మీకు రూ. 500, 1000 వస్తువులు అమ్మితే, రూ.5,000, 10,000 వస్తువులు అమ్మితే, రూ. 50,000 వస్తాయి. ఇది ఖర్చులకు ముందు వేసిన అంచనా. ఉద్యోగుల జీతాలు, విద్యుత్, రవాణా వంటి ఖర్చులను తీసివేసిన తర్వాత మాత్రమే నికర లాభాన్ని లెక్కిస్తారు.

**సరఫరాదారులకు తక్షణ చెల్లింపు**

వస్తువులను సరఫరా చేసే తయారీదారులు, పంపిణీదారులు, తమకు వస్తువులు అందిన వెంటనే డబ్బు పొందడం చాలా ముఖ్యం. సరఫరాదారులకు సకాలంలో చెల్లించడం డి-మార్ట్ కొనుగోలు విధానంలో ఒక ముఖ్యమైన భాగమని వ్యాపార నివేదికలు చెబుతున్నాయి. డబ్బు త్వరగా అందుతుంది. సరఫరాదారులు దానిని ఉత్పత్తిలో తిరిగి పెట్టుబడి పెట్టగలరు. ప్రతిఫలంగా తయారీదారులు పెద్ద ఆర్డర్‌లకు, సకాలంలో చెల్లింపులకు డి-మార్ట్‌కు అదనపు తగ్గింపులను అందిస్తారు. దీనివల్ల ఆ సంస్థ వినియోగదారులకు వస్తువులను తక్కువ ధరలకు అమ్మగలుగుతుంది.

స్టోర్ ఖర్చులపై కఠినమైన నియంత్రణ

సూపర్‌మార్కెట్ వ్యాపారంలో సరుకుల కొనుగోలుతో పాటు, దుకాణం అద్దె, ఉద్యోగుల జీతాలు, విద్యుత్, ఇంటీరియర్స్, రవాణా వంటి ఖర్చులు లాభాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. డి-మార్ట్ అనేక ప్రదేశాలలో తన సొంత భవనాలను ఉపయోగిస్తుంది. సొంత భవనాలు కలిగి ఉండటం వల్ల అద్దె ఆదా అవుతుంది. కానీ నిర్వహణ, పన్ను ఖర్చులు మాత్రం ఉంటాయి. అయితే డి-మార్ట్ తన దుకాణాలను ఆర్భాటంగా అలంకరించదు. వస్తువులను అమర్చి, స్థలాన్ని తెలివిగా ఉపయోగించడం ద్వారా వారు చాలా డబ్బు ఆదా చేస్తారు.

ఇన్వెంటరీ టర్నోవర్

సరుకులు ఎక్కువ కాలం దుకాణంలో ఉండిపోతే, పెట్టిన పెట్టుబడి నిరుపయోగంగా మిగిలిపోతుంది. అంతేకాకుండా, నిల్వ ఖర్చులు పెరగడంతో పాటు, సరుకులు పాడైపోయే లేదా గడువు ముగిసిపోయే ప్రమాదం కూడా ఉంది. డి-మార్ట్ నిత్యావసర వస్తువులను వేగంగా అమ్మి, కొత్త ఉత్పత్తులను వెంటనే అందుబాటులోకి తెస్తుంది. దీనివల్ల వ్యాపారంలో డబ్బు వేగంగా చలామణి అవుతుంది. ఉదాహరణకు లక్ష రూపాయల విలువైన వస్తువులు త్వరగా అమ్ముడవుతాయి. అదే డబ్బుతో మళ్లీ కొత్త వస్తువులు కొనుగోలు చేస్తుంది. ఏ వస్తువులు త్వరగా అమ్ముడవుతున్నాయో, ఏవి అమ్ముడుపోకుండా మిగిలిపోతున్నాయో కంపెనీ నిశితంగా పర్యవేక్షిస్తుంది.

ప్రైవేట్ లేబుల్‌ల వాటా

డి-మార్ట్ తన సొంత బ్రాండ్ (ప్రైవేట్ లేబుల్స్) క్రింద అనేక వస్తువులను విక్రయిస్తుంది. ఈ బ్రాండ్లు ముఖ్యంగా కిరాణా సామాగ్రి, ధాన్యాలు, గృహోపకరణ వస్తువులలో కనిపిస్తాయి. ఇలాంటి ఉత్పత్తుల వల్ల మధ్యవర్తుల ఖర్చులు తగ్గుతాయి. అలాగే ధరపై కంపెనీకి నియంత్రణ ఉంటుంది. అయితే, ఇందులో ప్యాకేజింగ్, నాణ్యత నియంత్రణ, రవాణా, ఉత్పత్తి ఖర్చులు కూడా చేరి ఉంటాయి.

2025-26 ఆర్థిక సంవత్సరం: కంపెనీ వాస్తవ లాభం ఎంత?

డి-మార్ట్‌ను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరపు వార్షిక నివేదిక ప్రకారం:

కంపెనీ మొత్తం రాబడి (కార్యకలాపాల ద్వారా వచ్చే రాబడి) సుమారు రూ. 66,968 కోట్లుగా ఉంది. పన్ను తర్వాత లాభం (ౡూ) సుమారు రూ. 3,224 కోట్లుగా ఉంది. లాభ మార్జిన్ (ౡూ మార్జిన్) -- సుమారు 4.8%. అంటే ప్రతి రూ. 100 రాబడికి, పన్నులు చెల్లించిన తర్వాత కంపెనీ సుమారు రూ. 4.80 లాభం సంపాదించింది. ఇది కంపెనీ మొత్తం అకౌంటింగ్ ఆధారంగా లెక్కించిన రేటు, అంతేగానీ ప్రతి అంశంపై రూ. 4.80 లాభం వస్తుందని దీని అర్థం కాదు.

వ్యాపారానికి కొత్త సవాళ్లు

కేవలం ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్మడం శాశ్వత విజయానికి హామీ ఇవ్వదు. మారుతున్న వినియోగదారుల కొనుగోలు అలవాట్లు, పోటీ కంపెనీల నుండి లభించే తగ్గింపులు, పెరుగుతున్న ఉద్యోగులు, రవాణా ఖర్చులు, ఇంకా కొత్త శాఖలను తెరవడానికి అవసరమైన పెట్టుబడి -- ఇవన్నీ లాభాలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా 'క్విక్ కామర్స్' (అంటే 10 నిమిషాల్లో డెలివరీ చేసే కంపెనీలు) వేగంగా అభివృద్ధి చెందడం ఇటీవలి కాలంలో సాంప్రదాయ సూపర్ మార్కెట్లకు ఒక పెద్ద సవాలుగా మారింది. డి-మార్ట్ విజయం రాత్రికి రాత్రే సాధ్యపడలేదు. భారీ కొనుగోళ్లు, సరఫరాదారులతో మంచి ఆర్థిక సంబంధాలు, వస్తువుల వేగవంతమైన అమ్మకాలు, వ్యయ నియంత్రణ, సొంత ఉత్పత్తుల కారణంగా ఆ సంస్థ ఈ విజయాన్ని సాధించింది. ఒకే వస్తువుపై అధిక లాభాలను ఆశించకుండా, ప్రతి ఖర్చుపై నిశితంగా దృష్టి సారిస్తూ, నిరంతరం అనేక ఉత్పత్తులను విక్రయించడం ద్వారా ఒక సంస్థ ఎలా వృద్ధి చెందగలదో చెప్పడానికి డి-మార్ట్ ఒక మంచి ఉదాహరణ.

# ఈ బైక్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ సరికొత్త బైక్ కేవలం రూ.4,999తో బుకింగ్!

సౌకర్యవంతమైన ప్రయాణం కోసం బోన్నెవిల్ టి40 ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్క్‌లను, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది. ఇవి కఠినమైన రోడ్లు, చిన్న గుంతల నుండి వచ్చే కుదుపులను గ్రహించడంలో సహాయపడతాయి. రెండు.. ప్రీమియం రెట్రో బైక్‌లను ఇష్టపడే వారి కోసం, ట్రయంఫ్ భారతదేశంలో తన కొత్త బోన్నెవిల్ టి40 కోసం బుకింగ్‌లను ప్రారంభించింది. ఈ బైక్‌ను కొనుగోలు చేయాలనుకునే వారు కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో కేవలం రూ.4,999 చెల్లించి బుక్ చేసుకోవచ్చు. దీని రూపం గతకాలపు క్లాసిక్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. అదే సమయంలో రోజువారీ రైడింగ్‌ను సులభతరం చేయడానికి ఇందులో ఆధునిక సాంకేతికత కూడా ఉంది. కంపెనీ భారత మార్కెట్లో బోన్నెవిల్ టి40ను, దాని డార్క్-థీమ్డ్ బోన్నెవిల్ టి40 బ్లాక్ వేరియంట్‌తో పాటు, తక్కువ ధర కలిగిన బోన్నెవిల్ టి4ను కూడా ప్రవేశపెట్టింది. బోన్నెవిల్ టి40 ధర రూ.2.80 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) నుండి ప్రారంభమవుతుంది. టి40 బ్లాక్ ధర కూడా దాదాపు అంతే ఉంటుంది. బోన్నెవిల్ టి4ను రూ.2.55 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరతో కొనుగోలు చేయవచ్చు.

బోన్నెవిల్ టి40 డెలివరీలు నవంబర్‌లో ప్రారంభం కానున్నాయి:

మీరు ట్రయంఫ్ బోన్నెవిల్ టి40 బుక్ చేసుకుంటే ఎక్కువ కాలం వేచి ఉండాల్సిన అవసరం లేదు. కంపెనీ ప్రకారం, భారతదేశంలో డెలివరీలు నవంబర్ 2026లో ప్రారంభమవుతాయి. దీనితో పోలిస్తే బోన్నెవిల్ టి4 కొనుగోలు చేసే కస్టమర్లు మరికొంత కాలం వేచి ఉండాల్సి ఉంటుంది. ఈ మోడల్ డెలివరీలు జనవరి 2027 రెండవ వారంలో ప్రారంభం కానున్నాయి.

రెండు బైక్‌లకూ కంపెనీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా బుకింగ్‌లు చేసుకోవచ్చు. అయితే మీ నగరం, డీలర్‌షిప్‌ను బట్టి డెలివరీ తేదీలు మారవచ్చు. అందువల్ల, బుకింగ్ చేసుకునే ముందు మీకు సమీపంలోని డీలర్‌ను సంప్రదించడం ఉత్తమం.

349ౡ ఇంజన్‌ను 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో అందిస్తారు:



ట్రయంఫ్ బోన్నెవిల్ టి40 , 349ఓఓ, సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజన్‌తో పనిచేస్తుంది. కంపెనీ ఈ ఇంజన్‌ను ప్రత్యేకంగా బోన్నెవిల్ సిరీస్ కోసం ట్యూన్ చేసింది. ఈ ఇంజన్ 29 ష్ఠజూ శక్తిని, 31.2 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్‌కు 6-స్పీడ్ గేర్‌బాక్స్ జత చేసింది. ఇది బైక్‌ను వివిధ వేగాల వద్ద నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో రైడ్-బై-వైర్ థ్రాటిల్ టెక్నాలజీ కూడా ఉంది. సులభంగా చెప్పాలంటే, ఈ సిస్టమ్ ఇంజిన్ పవర్ అవుట్‌పుట్‌ను ఎలక్ట్రానిక్‌గా నియంత్రిస్తుంది. స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్ కూడా స్టాండర్డ్‌గా వస్తుంది. ఇది క్లచ్ ఆపరేషన్‌ను సులభతరం చేస్తుంది. గేర్లు మార్చేటప్పుడు రైడర్‌కు మెరుగైన నియంత్రణను ఇస్తుంది.

**బ్రేకులు, సస్పెన్షన్‌లో ప్రత్యేకత ఏమిటి?**

సౌకర్యవంతమైన ప్రయాణం కోసం బోన్నెవిల్ టి40 ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్క్‌లను, వెనుక భాగంలో ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది. ఇవి కఠినమైన రోడ్లు, చిన్న గుంతల నుండి వచ్చే కుదుపులను గ్రహించడంలో సహాయపడతాయి. రెండు చక్రాలకూ ూదీూతో కూడిన డిస్క్ బ్రేకులు బ్రేకింగ్ విధులను నిర్వహిస్తాయి. ఇది అకస్మాత్తుగా బ్రేక్ వేసినప్పుడు చక్రాలు లాక్ అయిపోయే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ బైక్‌లో ముందువైపు 18-అంగుళాల, వెనుకవైపు 17-అంగుళాల స్పోక్ చక్రాలు ఉన్నాయి. మొత్తమ్మీద బోన్నెవిల్ టి40 క్లాసిక్ లుక్స్‌తో పాటు ఆధునిక ఫీచర్లను కోరుకునే కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంది. దీని ధరలు రూ.2.80 లక్షల నుండి ప్రారంభమవుతాయి. అయితే తక్కువ బడ్జెట్ ఉన్నవారికి బోన్నెవిల్ టి4 కూడా ఒక ఎంపికగా ఉంది.

# 130 గజాల ఇంటి నిర్మాణానికి ఎన్ని ఇటుకలు అవసరం ధర ఎంత పూర్తి డిటేయిల్స్..!



ఇటుకల ధరలు వాటి నాణ్యతతో ముడిపడి ఉంటాయి. మంచి నాణ్యత గల ఇటుకలు అధిక మన్నికను కలిగి ఉంటాయి. అలాగే నిర్మాణానికి బలాన్ని చేకూరుస్తాయి. సాధారణంగా మొదటి తరగతి ఇటుకలు అధిక ధరను కలిగి ఉంటాయి. అయితే అవి ఉత్తమ.. ఇంటి నిర్మాణం అనేది ఒక పెద్ద ప్రాజెక్ట్. ఇందులో ఇటుకల ఎంపిక, వాటి ఖర్చు కీలక పాత్ర పోషిస్తాయి. ఇటుకలు ప్రస్తుత మార్కెట్ ధరలు, వివిధ రకాలు,130 గజాల స్థలంలో ఇంటిని నిర్మించడానికి ఎన్ని ఇటుకలు అవసరమవుతాయి అనే దానిపై మేస్త్రీలు, బిల్డర్స్ వివరాలు అందించారు.

**ఇటుకల ప్రస్తుత ధరలు:**

ప్రస్తుతం మార్కెట్లో ఇటుకల ధరలు వాటి నాణ్యత, తయారీ పద్ధతి, ప్రాంతాన్ని బట్టి గణనీయంగా మారుతూ ఉంటాయి. 1000 ఇటుకలకు సగటు ధర రూ.7,000 నుండి రూ.7,600 వరకు ఉంది. ఈ ధరలు ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉంటుందని గుర్తించుకోండి. గ్రామీణ ప్రాంతలు, నగర ప్రాంతాల్లో ధరల్లో తేడా ఉంటుందని గుర్తించుకోండి. అలాంటప్పుడు ధర ఎక్కువ తక్కువ కావచ్చు. ఈ వివరాలు ఒక అంచనా ప్రకారం మాత్రమే. అమలాపురం, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వంటి కొన్ని ప్రాంతాల్లో 1000 ఇటుకలకు ప్రస్తుతం రూ.7,200 నుండి రూ.7,300 వరకు ధర పలుకుతోంది. ఇటుకల మందం, నాణ్యత బట్టి ఈ ధరలలో స్వల్ప వ్యత్యాసాలు ఉంటాయి.

**ఇటుకల నాణ్యత, ధరపై ప్రభావం:**

ఇటుకల ధరలు వాటి నాణ్యతతో ముడిపడి ఉంటాయి. మంచి నాణ్యత గల ఇటుకలు అధిక మన్నికను కలిగి ఉంటాయి. అలాగే నిర్మాణానికి బలాన్ని చేకూరుస్తాయి. సాధారణంగా మొదటి తరగతి ఇటుకలు అధిక ధరను కలిగి ఉంటాయి. అయితే అవి ఉత్తమ నాణ్యతను అందిస్తాయి. రెండవ, మూడవ కేటగిరి ఇటుకలు తక్కువ ధరకు లభిస్తాయి. కానీ వాటి నాణ్యత, మన్నిక తక్కువగా ఉండవచ్చు. నిర్మాణ అవసరాలు, బడ్జెట్ ఆధారంగా సరైన ఇటుకలను ఎంచుకోవడం ముఖ్యం.

**ఇటుక రవాణా, ఖర్చు:**

ఇటుకలను సాధారణంగా ట్రక్కుల ద్వారా రవాణా చేస్తారు. ఒక సాధారణ ట్రక్కులో 5,000 నుండి 6,000 ఇటుకలు పడతాయి. ఈ ట్రక్కు ఇటుకల రవాణా ఖర్చుతో కలిపి సుమారు రూ.35,000 నుండి రూ.36,000 వరకు ఉంటుంది. రవాణా దూరం, ఇంధన ధరలు, స్థానిక రవాణా ఛార్జీలను బట్టి ఈ ఖర్చు మారవచ్చు.

**130 గజాల ఇంటికి అవసరమైన ఇటుకల అంచనా:**

సుమారు 1200 చదరపు అడుగులు (లేదా 3 సెంట్లు లేదా 130 గజాలు) విస్తీర్ణంలో నిర్మించే ఇంటికి అవసరమైన ఇటుకల సంఖ్యను అంచనా వేయడం నిర్మాణం ప్రారంభించే ముందు కీలకమైన దశ. ఒక సాధారణ అంచనా ప్రకారం, చుట్టూ కాంపౌండ్ వాల్‌తో కలిపి 130 గజాల ఇంటి నిర్మాణానికి దాదాపు 25,000 ఇటుకలు అవసరం అవుతాయని మేస్త్రీలు, బిల్డర్లు చెబుతున్నారు. ఈ అంచనా ఇంటి డిజైన్, గోడల మందం, అంతస్తుల సంఖ్య, కాంపౌండ్ వాల్ పరిమాణం వంటి అంశాలపై ఆధారపడి మారుతుంది.

**మొత్తం ఖర్చు అంచనా:**

ఒక 130 గజాల ఇంటికి 25,000 ఇటుకలు అవసరమైతే, 1000 ఇటుకల ధర రూ.7,200 అనుకుంటే, మొత్తం ఇటుకల ఖర్చు సుమారు రూ.1,80,000 (25,000/1000 ఇటుకలకు రూ.7,200) అవుతుంది. దీనికి రవాణా ఖర్చులు అదనం. ఇది కేవలం ఇటుకల ఖర్చు మాత్రమే, మొత్తం ఇంటి నిర్మాణ వ్యయం వివిధ ఇతర సామగ్రి, శ్రమ ఖర్చులతో కలిపి గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. ఇంటి నిర్మాణం అనేది ఒక పెద్ద పెట్టుబడి, కాబట్టి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగడం అవసరం. ఇటుకల ధరలు మరియు అవసరమైన పరిమాణంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం నిర్మాణ బడ్జెట్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.